ఈనాడు
విజయవాడ
ఆదివారం 5 మే 2013 | 20 పేజీలు

# ఆయుష్‌లో మోకాలు కీలు మార్పిడి శస్త్రచికిత్స



శస్త్ర చికిత్స వివరాలను వెల్లడిస్తున్న వైద్యులు

**కొత్తఆస్పత్రి సెంటర్, న్యూస్‌టుడే:** ఆయుష్ హాస్పిటల్స్‌లో 52 ఏళ్ల మహిళకు అరుదైన మోకాలు కీలు మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా చేశామని హాస్పిటల్స్ వైద్యులు వి. అయ్యప్ప, టి. రాజేష్, వై. రమేష్‌బాబు చెప్పారు. గుంటూరు ...

మోకాలు నొప్పి వంకరతో బాధపడుతున్నారు. మూడు నెలలుగా నొప్పి తీవ్రమై మోకాలు 90 డిగ్రీల నుంచి 60 డిగ్రీల వరకు వంగిపోవడంతో కింది భాగంలోని ఎముక విరిగిపోయి నడవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యారు. చికిత్స నిమిత్తం ఆమె ఆస్పత్రికి రాగా జాయింట్ రీప్లేస్‌మెంట్ వైద్యులు పరీక్షించి మోకాలు ఎముక అరిగిపోవడాన్ని గుర్తించారు. గత నెల 30న శస్త్రచికిత్స చేసి అమెరికాలో తయారైన అధునాతన కీలు అమర్చారు. బోన్ గ్రాఫ్టింగ్‌తో పోతున్న పరిమాణాన్ని అమర్చి వంపును సరిచేశారు. దీంతో పాటు కణజాలాలను తొలగించారు. ఆస్పత్రిలోని నావిగేటర్ థియేటర్ ఉండడంతో మూడు గంటల పాటు శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహిం...